# నవభూమి
## హైదరాబాద్
31 జులై,2025 గురువారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in




## రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
### భర్తీ చేయని పోస్టుల భర్తీకి
# గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ ప్రతినిధి-నవభూమి, జూలై 30:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భర్తీ చేయని పోస్టులని భర్తీ చేసేలా కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగానే పదవుల భర్తీకి రంగం సిద్ధం చేసింది. తెలంగాణలోని కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ బోర్డుల్లో డైరెక్టర్లు, మెంబర్ల నియామకంపై కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. ఈరోజు(బుధవారం) సీఎం రేవంత్‌రెడ్డితో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ భేటీ కానున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున ఆశావహుల పేర్లను సిఫారసు చేశారు పార్టీ బాధ్యులు. జిల్లా ఇన్‌చార్జ్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీలు ఇచ్చిన నివేదికలను టీపీసీసీ చీఫ్, పార్టీ ఇన్‌చార్జ్ అందుకున్నారు. నియోజక వర్గానికి ఇద్దరు చొప్పున అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. పదవుల్లో సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. 50 ఏళ్ల లోపు వారికే 60 శాతం పదవులు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఇవాళో, రేపో లిస్ట్ రేవంత్ ప్రభుత్వం విడుదల చేయనుంది.

**సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ.. కీలక అంశాలపై చర్చ**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

**కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో అసెంబ్లీలో చర్చ.. కీలక నిర్ణయాల దిశగా రేవంత్ ప్రభుత్వం..!**

కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ నెలకొంది. రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు ముగియనుంది. ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తయింది. రేపు ఫైనల్ రిపోర్టుపై పీసీ ఘోష్ సంతకం చేయనున్నారు. ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్ అందజేయనుంది. జస్టిస్ ఘోష్ కమిషన్ గడువును మరో 2, 3 రోజులు రేవంత్ ప్రభుత్వం పెంచే అవకాశాలు ఉన్నాయి. కమిషన్ రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో ఏయే అంశాలు చేర్చారనే అంశం ఉత్కంఠగా మారింది. కాగా, గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీమ్ కోర్టు మాజీ జడ్జి పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌ను 2024లో రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్‌తో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను, పలువురు కీలక అధికారులను ఈ కమిషన్ విచారణ జరిపింది. ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్, ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన అధికారులని క్డూడా విచారించింది. కమిషన్‌కు వారు ఇచ్చిన సమాచారం కూడా కీలకంగా మారింది. అయితే దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పనిచేసిన పలువురు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ తనిఖీల్లో పలు కీలక డాంక్యుమెట్లని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి సమర్పించారు. అయితే రేపట (గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ పూర్తికానుంది. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్.. సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

**పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్.. సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు**

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం చేశారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని.. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు గానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. జూపార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హెూటల్ నిర్మించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు



# చెరువుల సుందరీకరణే ప్రధాన ధ్యేయం

- శేరిలింగంపల్లిలోని 64 చెరువుల అభివృద్ధి
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 30:** చెరువులను సుందరీకరించి భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే ప్రధాన ధ్యేయమని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న చెరువుల సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ గాంధీ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 64 చెరువులలో చేపట్టిన సుందరీకరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చెప్పారు. పనులలో అలసత్వం లేకుండా నిర్ణీత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మిగతా



అన్ని చెరువుల అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్, ఇతర అభివృద్ధి పనును సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ నారాయణ, డీఈ నళిని, ఏఈలు లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, శశాంక్, సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలి

- సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 30:** వస్తు, సేవల పన్నుకు (జీఎస్టీ) సంబంధించి ఎగవేతలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. వాణిజ్య పన్నుల శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ పరిధిలోని సంస్థలు సక్రమంగా పన్ను చెల్లించేలా చూడాలని సీఎం సూచించారు. అదే సమయంలో చెల్లింపుదారులకు సంబంధించి అనుమానాలు, సందేహాల నివృత్తికి కాల్‌సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సెంటర్ నిర్వహణలో ఏఐను వినియోగించుకోవాలని



సీఎం సూచించారు. జీఎస్టీ, ఇతర పన్నుల విషయంలో పొరుగు రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి మేలైన విధానాలను స్వీకరించాలన్నారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వాణిజ్య పన్నుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్ హరిత పాల్గొన్నారు

# పార్కులను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

### - జూబ్లీ ఎంక్లేవ్ పార్కులను సంరక్షిస్తాం

### - కబ్జాదారులను హెచ్చరించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 30:** పార్కులను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హెచ్చరించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ ఎంక్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు ఎమ్మెల్యేను కలిసి కబ్జాదారుల నుండి పార్కులను కాపాడాలని వినతిపత్రం ఇచ్చారు. మూడు పార్కులను, రోడ్లను కొందరు వ్యక్తులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులకు విన్నవించుకున్నా ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కుల ఆక్రమణపై స్పందించిన పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జూబ్లీ ఎంక్లేవ్ కాలనీలోని పార్కులు, రోడ్లు కబ్జా చేస్తున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పార్కులు, రోడ్లను సంరక్షించి వాటిని అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు.

# దేవాలయాల్లో వరుస దొంగతనాలు

### ఛేదించిన చందానగర్ పోలీసులు

### ముగ్గురు దొంగల ముఠా అరెస్ట్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 30:** దేవాలయాల్లో వరుస దొంగతనాల కేసును చందానగర్ పోలీసులు ఛేదించారు. ముగ్గురు దొంగల ముఠాను పట్టుకుని బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం హనుమాన్ దేవాలయంలో గతంలో దొంగతనం జరిగింది. వారం క్రితం హుడా కాలనీలోని సాయిబాబా ఆలయం, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాలయంలో వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. కేసు నమోదు చేసిన చందానగర్ పోలీసులు మియాపూర్ ఏసీపీ సిహెచ్.వై.శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో చందానగర్ ఇన్స్పెక్టర్ ఎస్.విజయ్, డిఐ భాస్కర్ ఆధ్వర్యంలో డిఎస్ఐ ఎం.నరసింహ్మా రెడ్డి, క్రైమ్ సిబ్బంది నాలుగైదు రోజులు రాత్రింబవళ్లు ముమ్మరంగా గాలించారు. హుడా కాలనీ సాయిబాబా గుడి వద్ద నుండి వరుసగా వందలాది సీసీ కెమెరాల ఫుటేజీని సేకరించి, వాటి అధారంగా గాజులరామారంలోని రోడామేస్త్రి నగర్ కు చెందిన మహమ్మద్ అన్వర్, శుభమ్ సింగ్, ధర్మేష్ కున్వర్ చోరీలకు పాల్పడ్డట్టు గుర్తించారు. దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు ఆలయాల్లో ఎత్తుకెళ్లిన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దేవాలయాల్లో దొంగతనాలు చేయడానికి దొంగలు ఉపయోగించిన ఒక బైకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను బుధవారం రిమాండుకు పంపించారు. ఈ వరుస దొంగతనాల కేసులను ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన చందానగర్ పోలీసులను సైబరాబాద్ కమీషనరేట్ ఉన్నతాధికారులు అభినందించారు.

# ఫీల్డ్ అసిటెంట్ల మధ్య వ్యత్యాసం లేకుండా, అందరికి ఒకే జీతం ఇవ్వాలని మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 30:** ఫీల్డ్ అసిటెంట్లకు గ్రూప్ ఇస్యూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని మంత్రి సీతక్క హామీ సర్క్యులర్ 4779 రద్దు, గతంలో తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి తీసుకునేలా సాధ్య సాధ్యాలను పరిశీలించాలని ఆదేశాలు జీతాల పెంపు, గా పరిగణించాలి వంటి అంశాలపై ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం ఫీల్డ్ అసిస్టెంట్లు బదిలీలకు అనుమతి శాఖ పరిధిలోని అన్ని అంశాలను పరిష్కరిస్తామని హామీ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్కను సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు పదేళ్లుగా పరిష్కారం గాని సమస్యలు సీతక్కతోనే పరిష్కారమైందంటూ కొనియాడిన ఫీల్డ్ అసిస్టెంట్లు.

# సీగాచి పరిశ్రమలో మరణించిన వ్యక్తులకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** సీగాచి పరిశ్రమలో మరణించిన వ్యక్తులకు బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. పాశమైలారం సిగాచి పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించి 30 రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశమైలారం పరిశ్రామిక వాడలో అత్యంత విషాదం ఈ దుర్ఘటన అని తెలిపారు. ఒక అగ్ని ప్రమాదంలో 54 మంది మరణించడం పెద్ద సంఘటన అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున మరణించిన కార్మికులు పరిశ్రమ స్టాప్ కు నివాళు లర్పిస్తున్నామని వారి ఆత్మకు శాంతి చేకూరాలని తామంతా ప్రార్థిస్తున్నామని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఇస్తామన్నా కోటి రూపాయలు పరిశ్రమ కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇవ్వకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి కేటీఆర్‌ల స్ఫూర్తితో పోరాడుతుందని అన్యాయానికి గురవుతున్న బాధిత కుటుంబాలకు అండగా నిలిచి నష్టపరిహారం చెల్లించేలా పోరాడతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్,మాణిక్ యాదవ్, రామకృష్ణ ముదిరాజ్,మొబైల్ అసోసియేషన్ సభ్యులు నరేందర్ రెడ్డి, అహ్మద్,భూపాల్,నర్సోతం రెడ్డి, దీపక్, ఎస్ ఆర్ కె యువసేన సభ్యులు ధన్ రాజ్, షకీల్, సల్మాన్,సాయి కుమార్,దుర్గా సాయి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండీఆర్ ఫౌండేషన్‌కు మరో అవార్డు




**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పఠాన్ చెరు నియోజకవర్గం పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎండీఆర్ ఫౌండేషన్‌కు మరో అవార్డు దక్కింది. హైదరాబాద్ బాచుపల్లి ఎస్విఎం గ్రాండ్ హోటల్లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేమ్ చేంజర్ అవార్డు 2025 కార్యక్రమంలో ఎండీఆర్ ఫౌండేషన్ కు గేమ్ చేంజర్ అవార్డు ను ప్రధానం చెసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎండీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సుధన్ సంస్థ తరపున అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ప్రోత్సాహం మరియు కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సహకారంతో ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఫౌండేషన్ చేపట్టిన ముఖ్యమైన సేవలలో గుర్తు తెలియని మృతదేహాల దహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఆర్థికంగా బలహీనులైన విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, అలాగే ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక, నిత్యావసర సరుకులు మరియు మానసిక మద్దతు వంటి సేవలు ఉన్నాయి. ఈ అవార్డు మా సేవా కార్యక్రమాల పట్ల సమాజం చూపిన అంగీకారానికి నిదర్శనం. ఇది మా బాధ్యతను మరింత పెంచింది. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజాపయోగ సేవలతో ముందుకు సాగుతాం.

# బొల్లారం బీజేపీ పార్టీలో యువకుల చేరిక

- బిజెపి పార్టీ పటిష్టానికి అందరూ కలిసి పని చేయాలి
- గోదావరి అంజిరెడ్డి పిలుపు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 30:** బొల్లారం మున్సిపల్ పరిధిలో పలు కాలనీల యువత బిజెపి పార్టీలో చేరారు. బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి యువతకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన యువత బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేస్తున్న పలు సామాజిక కార్యక్రమాలు తమకు నచ్చినందుకు పార్టీలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా యువకులు చెప్పారు. ఈ సందర్భంగా బొల్లారం బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి యువత కృషి ఎంతో అవసరం ఉందని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి, ఎస్సి మోర్చా అధ్యక్షులు అరుణ్, మోహిత్ రాజ్ పుత్, సురేష్, పలువురు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# లాఠీ క్రీడలు చాంపియన్ షిప్‌లో పటేల్ గూడాకు చెందిన విద్యార్థులు



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** నేపాల్ ఖాట్మాండులో ఆగష్టు 2 న జరగనున్న ఆసియా సాంప్రదాయ లాఠీ క్రీడలు చాంపియన్ షిప్ లో భారత దేశం తెలంగాణ రాష్ట్రం పటాన్ చేరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పటేల్ గూడా కు చెందిన విద్యార్థులు ఆడనున్నారు. పటేల్ గూడా లోని ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు శ్రీవల్లి, కృతిక 10వ తరగతి, విద్యార్థి సాన్వి 8వ తరగతి తెలంగాణ లాఠీ క్రీడల చాంపియన్ షిప్ జట్టు తరపున సెలెక్ట్ అయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అక్బర్ ఖాన్ టీమ్ ఇంచార్జీగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశం నుండి నేపాల్ లో జరగబోయే లాఠీ క్రీడలు చాంపియన్ షిప్ కు వెళ్లడం చాలా సంతోషంగా ఉందని తప్పకుండా మన దేశానికి పథకాన్ని సాధిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలు భారతదేశం నుండి నేపాల్ కు వెళ్లి క్రీడ పోటీలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 30:** హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల, ఇతర ఉన్నతాధికారులు

# పాఠశాల సమీపంలోని గ్యాస్ గోదాం తరలించాలంటూ ఆదేశం

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూలై 30:** భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నివాస ప్రాంతానికి అత్యంత సమీపంలో ఉన్న గ్యాస్ గోదాం వల్ల ముప్పును గురించి ఫిర్యాదు .1224/2022) పై స్పందించిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్. జిల్లా కలెక్టర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గౌరవ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని కమిషన్, ఈ విషయమై 14.07.2025న ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలలూ, నివాస ప్రాంతాల మధ్య ఇటువంటి ప్రమాదకర గోడౌన్ల నిర్వహణ ప్రజల జీవించే హక్కును (ఆర్టికల్ 21) ఉల్లంఘించడమేనని కమిషన్ పేర్కొంది. ఇలాంటి ప్రాంతాల్లో ప్రమాదకర పదార్థాల నిల్వ ప్రజల ప్రాణభద్రతకు ముప్పుగా నిలుస్తుందని స్పష్టం చేసింది. రెండు నెలల లోపు సంబంధిత అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను కమిషన్ ఆదేశిస్తూ కేసును ముగించింది.

# హైదరాబాద్‌లో తమ 33వ స్టోర్ ప్రారంభోత్సవాన్ని వేడుక జరుపుకుంటోన్న క్రోమా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 30:** టాటా గ్రూప్ కు చెందిన భారతదేశపు విశ్వసనీయ ఓమ్ని-ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, సుచిత్ర సర్కిల్ సమీపంలోని బ్లిస్ ఎంవిఎంలో తమ సరికొత్త రిటైల్ స్టోర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది హైదరాబాద్‌లో బ్రాండ్ 33వ స్టోర్ కాగా తెలంగాణలో సంస్థకు ఇది 37వ స్టోర్, ఈ ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికతను వినియోగదారులకు దగ్గరగా తీసుకురావాలనే దాని నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుంది. ఒకప్పుడు ద్రాక్ష తోటలు , ఫామ్‌హౌస్‌లకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న నివాస మరియు వాణిజ్య కేంద్రంగా, విద్యా సంస్థలు మరియు వ్యాపార సంస్థల నిలయంగా గుర్తింపు పొందిన సుచిత్ర సర్కిల్ సమీపంలో 9,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో వున్న ఈ కొత్త క్రోమా స్టోర్ వినియోగదారులకు లీనమయ్యే షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. వినియోగదారుల ఎలక్ట్రానిక్స్, గృహ , వంటగది ఉపకరణాలు, వ్యక్తిగత గాడ్జెట్‌లు మరియు స్మార్ట్ హోమ్ సొల్యూషన్‌ల యొక్క సమగ్ర ఉత్పత్తులను సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బంది మార్గదర్శకత్వంలో ఒకే చోట అన్వేషించవచ్చు. కొత్త స్టోర్ ప్రారంభం గురించి ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ ప్రతినిధి మాట్లాడుతూ, "హైదరాబాద్ ఎల్లప్పుడూ టెక్నాలజీని స్వీకరించడంలో ముందుంది. సుచిత్ర సర్కిల్ సమీపంలో ఉన్న మా స్టోర్, ప్రగతిశీల మనస్తత్వాన్ని కలిగి ఉంది, ప్రతి కస్టమర్ వారికి అవసరమైనది ఖచ్చితంగా కనుగొనేలా డెమో ప్రాంతాలు , వ్యక్తిగతీకరించిన చర్చలకు అవకాశం అందిస్తుంది. జెఆర్ డి టాటా జన్మదినోత్సవం సందర్భంగా ఈ స్టోర్‌ను ప్రారంభించడం ఈ మైలురాయిని మరింత ప్రత్యేకంగా చేస్తుంది, ఎందుకంటే కమ్యూనిటీ ఆధారిత వృద్ధి కోసం ఆయన ముందుచూపుతో మేము ప్రేరణ పొందుతూనే ఉన్నాము. ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు మరియు జీవితాన్ని మెరుగుపరిచే స్మార్ట్ టెక్నాలజీల పట్ల నగరానికి ఉన్న కోరికను తీర్చడానికి ఈ షోరూమ్ రూపొందించబడింది" అని అన్నారు.

ప్రత్యేక ప్రారంభోత్సవ ఆఫర్‌లు:ఫ్లాట్ 15% తగ్గింపు రూ. 4,000 వరకు - మొదటి 15 రోజులు ఫ్లాట్ 15% తగ్గింపు రూ. 2,500 వరకు - తరువాత 15 రోజులుఖర్చు లేని ఈఎంఐ ఎంపికలు అందుబాటులో ఉన్నాయిఎంపిక చేసిన ఉపకరణాలపై ఉచితలి ఇన్‌స్టాలేషన్స్టోర్ ప్రతిరోజూ ఉదయం 11.00 నుండి రాత్రి 9.00 గంటల వరకు తెరిచి ఉంటుంది.

ఈ ప్రారంభంతో, పెద్ద ఫార్మాట్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ ప్రాంగణంలో అగ్రగామిగా క్రోమా




కొనసాగుతోంది, ఇప్పుడు 200ం నగరాల్లో 560ం స్టోర్‌లను మరియు 550 కంటే ఎక్కువ బ్రాండ్‌ల నుండి 16,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను కలిగి ఉంది. ఉత్పత్తులు, సేవలు కొనసాగుతున్న లాంచ్ ఆఫర్‌ల గురించి మరింత సమాచారం కోసం, దయచేసి సమీపంలోని క్రోమా స్టోర్ లేదా www.croma.com ని సందర్శించండి.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## ■ మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి



**మేడ్చల్ - జూలై 30(నవభూమి ప్రతినిధి)** మొదటి విడత లక్ష రూపాయలు విడుదలతో లబ్ధిదారుల్లో ఆనందం మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమమేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ 23సిఎం నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణ పనులను మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ శ్రీ చంద్ర ప్రకాష్ రెడ్డి గారితో కలిసి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జరుగుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి లబ్ధిదారులకు నిర్మాణ సంబంధించిన తగు సూచనలు చేసి తదనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారురాలు యాంజాల మంజుల కి బేస్మెంట్ లెవెల్ పూర్తి అవడంతో వారికి 1 లక్ష రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్ లో పడడంతో లబ్ధిదారురాలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం 23వ వార్డు పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు మహమ్మద్ రేష్మ సుల్తానా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగినదిలి. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ సొంతిళ్ళు ఉండాలన్న లక్ష్యంతో ప్రతి పేదోడి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని,త్వరగా ఇళ్ళు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తామని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఉండేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ పేద ప్రజలకు



ప్రజా ప్రభుత్వం అండగా ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఇప్పటికే చౌకధరల దుకాణం ద్వారా సన్న బియ్యంపంపిణీచేస్తున్నట్లు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మ200 యూనిట్లు కరెంటు ఉచితంగా,500 కే గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,రైతు భరోసా,62 వేల ఉద్యోగాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేర్చే విధంగా సుపరిపాలన శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో నెరవేరుస్తామని అన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా ప్రభుత్వం ద్వారా మంజూరు చేసే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలందరం కలిసి కృషి చేస్తామని త్వరలో అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,23వ వార్డు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సింగిరెడ్డి బాగి రెడ్డి,శ్రీనాథ్,మహమ్మద్ సాబేర్,పెంజర్ల భాస్కర్ యాదవ్,అప్పు,సయ్యద్ అఖిల్,మనోజ్,అక్రం,బాబేర్,ఆమీర్ మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాంచందర్,వార్డు ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్,వికాస్,మమత మున్సిపల్ సిబ్బంది,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంజనాద్రి ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ని ప్రారంభించిన మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 30:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం షాపూర్ నగర్ లో డాక్టర్ రమ్య రెడ్డి డాక్టర్ నరసింహారెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నటువంటి అంజనాద్రి ఆయుర్వేదిక్ హాస్పిటల్ ని ప్రారంభించిన మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . అనంతరం పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వైద్యం అందుబాటు ధరల్లో ఉండే విధంగా వైద్య సేవలు అందించాలని యాజమాన్యానికోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, మరలింగ,పవన్ ,హర్భజన్ సింగ్, శ్రీనివాస్ గౌడ్ బంధుమిత్రులు పాల్గొన్నారు

## సమస్యలపై పాదయాత్ర చేసి వాటర్ వర్క్స్ అధికారులతో పాటు, కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్- జూలై 30:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంగా జులరామారం డివిజన్ పరిధిలో ఆర్ కె లేఔట్‌లో డ్రైనేజ్ సమస్యలపై వాటర్ వర్క్స్ అధికారులతో ఆర్ కె లేఔట్ ప్రెసిడెంట్ హరికృష్ణతో కలిసి పాదయాత్ర చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ కాలనీ వాసులు తదితర నాయకులు పాల్గొన్నారు

## నిశ్చితార్థ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం, నవభూమి, జూలై 30:** దేవభక్తుని రవికుమార్ అనురాధ దంపతుల కుమారుడు సాయి కుమార్ నిశ్చితార్థ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కట్టా అజయ్ కుమార్, ముత్యాల వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి, జుల్కె 30:** ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టుకొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గౌరవం వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు









# అర్హులందరికి నూతన రేషన్ కార్డులు అందజేస్తాం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి
- ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు



**ఇబ్రహీంపట్నం, జులై 30 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని అర్హులైన ప్రతిఒక్కరికి నూతన్ రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని శాస్త్ర గార్డెన్స్ లో ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్ల ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీల పరిధిలోని లబ్ధిదారులకు నూతనంగా మజురైన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నట్లు చెప్పారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం, అభివృద్ధి పేరుతో పేదలకు అనేక పథకాలు వర్తింపజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, తహసీల్దార్ సునీత, మున్సిపల్ కమిషనర్ లు సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ, మాజీ జడ్పీటీసీ బి మహిపాల్, కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, మంఖాల దాసు, జయమ్మ మల్లేష్, ప్రశాంత్, కోడూరి రమేష్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





## మరకత లక్ష్మీ శ్రీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి , జూలై 30:-** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కన్నాజిగూడలో నీ ప్రపంచంలోనే అరుదైన అత్యంత విశిష్టమైన గరుడ పచ్చ ఎమ్రాల్డ్ తో మలిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో శుభ బుధవారం రోజున 32 ఔషధీకృత ద్రవ్యాలతో మోదకములు, తేనె, మల్లె ,తామర పుష్పాలతో లక్ష్మీ గణపతి మూల మంత్రం, శ్రీ మహాలక్ష్మి హెూమం, వంటి పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నామని భక్తుల సహకారం ఎంతైనా అవసరం ఉన్నదని భూదాన యజ్ఞంలో పాల్గొనాలని మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్టు ద్వారా ప్రతిరోజు దేవాలయంలో కూడా మరియు చిలకలగూడ చౌరస్తాలో హాస్పిటల్ దగ్గర అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆయన తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఆరం జ్యోతి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ, విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు ఆత్మీయ ఆహ్వానం





**కుత్బుల్లాపూర్ - నవభూమి ప్రతినిధి , జూలై 30:-** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.

## ఆగస్టు 5న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**ఆళ్ళపల్లి జులై 30 నవభూమి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరులతో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యు ఎస్ పి సి) ఆధ్వర్యంలో ఆగస్టు 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విద్యారంగం సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పిఆర్సి ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డిఏ లు వెంటనే చెల్లించాలి. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులందరిని వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యుత్ శాఖ ప్రక్షాళనకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

## ■ కొత్త డిస్కమ్ ఏర్పాటు సూచనలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 30:** ఇందులో భాగంగా రాష్ట్రం లో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తో పాటు కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్ కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు దీంతో ఇపుడున్న డిస్కమ్ ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్ ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్ ల పునరవ్యవస్తీకరణ తో పాటు విద్యుత్ సంస్థల పై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని అదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాల తో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలని అదేశించారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించిన సీఎం అన్ని ప్రభుత్వ



కార్యాలయాలపై సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని అధికారులకు సూచించిన సీఎం యుద్ధప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. , ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు

# వివాహిత దంపతుల ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్ - జూలై 30(నవభూమి ప్రతినిధి)** వివాహిత దంపతులు ఆత్మహత్య -రెండు కేసులు నమోదు, మిథిలానగర్, శాంతివనం బి-బ్లాక్ అపార్ట్మెంట్ వద్ద విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. ఒక వివాహిత దంపతులు వేరే వేరే ప్రదేశాల్లో ఉరివేసుకొని మృతిచెందిన దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఉదయం సుమారు 10:00 గంటల సమయంలో, అదే అపార్ట్మెంట్లో వాచ్మెన్గా పనిచేస్తూ, వాచ్మన్ రూమ్లో నివసిస్తున్న వెల్పూరి దుర్గారగినీ (వయస్సు: 22 సంవత్సరాలు) ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. ఫిర్యాదుదారు అయిన ఆమె తల్లి తెలిపిన మేరకు, దుర్గారగినీకి 2019లో వెల్పూరి దుర్గ శ్రీనివాసులు అనే వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత పది రోజులుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని, మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయిందని ఆమె వివరించారు.

ఘటన రోజు ఉదయం, దుర్గారగినీ గదిలో నుండి స్పందన లేకపోవడంతో, స్థానిక నివాసితులు ఆమె భర్త శ్రీనివాసులుతో కలిసి తలుపు బలవంతంగా తెరిచి చూడగా, ఆమె ఉరివేసుకొని మృతిచెందినదిగా కనబడింది. తర్వాత వెల్పూరి దుర్గ శ్రీనివాసులు, మల్లేశ్వరపు దుర్గారావు (ఫిర్యాదుదారు) వద్దకు వచ్చి విషయాన్ని తెలియజేశాడు. అనంతరం మల్లేశ్వరపు దుర్గారావు ఆయన భార్య, శ్రీనివాసులు అతని కుమారుడు వేర్వేరు బైకులపై సంఘటన స్థలానికి బయలుదేరారు. మార్గమధ్యలో మల్లేశ్వరపు దుర్గారావు తన వాహనానికి ఇంధనం నింపేందుకు ఓ పెట్రోల్ బంక్ వద్ద ఆగగా, అప్పటికే శ్రీనివాసులు కనిపించకపోవడంతో అతను ముందుగా వెళ్లిపోయాడని భావించారు. ఆ తరువాత మల్లేశ్వరపు దుర్గారావు దుర్గారగినీ మృతదేహాన్ని వారి నివాసంలో చూసి అక్కడ ఉన్నదారిలో ఉండిపోయారు. ఇదిలా ఉండగా, సుమారు 1300 గంటల సమయంలో, మల్లేశ్వరపు దుర్గారావుకు ఆయన కుమారుడు ఫోన్ చేసి, వెల్పూరి దుర్గ శ్రీనివాసులు కూడా తన దుర్గారావు ఇంట్లో ఉరివేసుకొని మృతిచెందాడని తెలిపాడు. వారు అక్కడికి చేరుకునేలోపే పొరుగువారు తలుపు బలవంతంగా తెరిచి లోపలికి వెళ్లగా, శ్రీనివాసులు పంకావంటే బెడ్షీట్ సహాయంతో ఉరివేసుకొని కనిపించాడు. ఈ సంబంధంగా రెండు వేర్వేరు కేసులు నమోదయ్యాయి, పూర్తి వివరాల కోసం సుదీర్ఘమైన దర్యాప్తు కొనసాగుతోంది.

## 3.5 లక్షల విలువైన

# దోపిడీ సొమ్ము స్వాధీనం

**కుత్బుల్లాపూర్- జూలై 30:(నవభూమి ప్రతినిధి),** జీడిమెట్ల పోలీసుల నిఘా విభాగం అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్ దొంగతనాలు దొంగతనాలలో పాల్గొన్న ఒక పేరుమోసిన ముఠా సభ్యులను అరెస్టు చేసింది. సుమారు 3.5 లక్షల విలువైన (02) మోటార్ సైకిళ్ళు (09) మొబైల్ ఫోన్లతో సహా దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. సిసిటివి ఫుటేజ్ విశ్లేషణ, సాంకేతిక నిఘా అనుమానిత డేటాబేస్‌ల ధృవీకరణతో కూడిన జాగ్రత్తగా దర్యాప్తు చేయడం ద్వారా ఈ కేసును ఛేదించారు వివరాలుఇలాఉన్నాయి. 27.07.2025న 1600 గంటలకు, కుతుబుల్లాపూర్ మండలం, చింతల్, అక్టోబరు 21 సంవత్సరాల వయస్సు గల కుమ్ డి. అఖిల నుండి ఫిర్యాదు అందింది. 27.07.2025న దాదాపు 1500 గంటల సమయంలో, ఆమె తన పని ముగించుకుని, తన హాస్టల్‌కు వెళ్లి షాపూర్ నగర్ బస్ స్టాప్ వైపు నడుస్తుండగా ఫోన్‌లో మాట్లాడుతూ, సుభమ్ హెూటల్ సమీపంలోకి చేరుకునేసరికి ఇద్దరు గుర్తు తెలియని నేరస్థులు ఆమె వెనుక నుండి బ్లాక్ కలర్ బైక్‌పై వచ్చి బలవంతంగా ఆమెను నెట్టి, ఆమె ఫోన్‌ను లాక్కున్నారు. వారు ఢీకొనడంతో, ఆమె కుడి చెవికి గాయం అయింది. బైక్ వెనుక ప్రయాణిస్తున్న వ్యక్తి ఎరుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడని తాను గుర్తించానని ఆమె పేర్కొంది. అభియోగాల అవగాహన:సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ బృందాలు, తప్పించుకునే మార్గాలను కవర్ చేసే సిసిటివి కెమెరాల ఫుటేజీని విశ్లేషించాయి. తెలిసిన నేరస్థులతో మోడస్ ఆపరాండి ఎంఒని సరిపోల్చడం ద్వారా అనుమానిత రికార్డులను ధృవీకరించడం ద్వారా, నిందితులను విజయ వంతంగా గుర్తించి పట్టుకున్నారు. ఆపరేషన్ పద్ధతి: ముఠా సభ్యులందరూ మద్యానికి, గంజాయి సేవనానికి బానిసలయ్యారు. నిందితులైన వరుణ్, శివ, నరేష్, కుమార్,



వెంకట్ సాయంత్రం వేళల్లో మెట్రో స్టేషన్, విజ్ఞానపురి కాలనీ, సంగీత్ నగర్, కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట బస్టాప్ వెనుక ఉన్న బహిరంగ ప్రదేశాల్లో క్రమం తప్పకుండా గుమిగూడేవారు, అక్కడ మేము మద్యం, గంజాయి తాగేవాళ్ళం. మత్తులో ఉన్న మేము కూకట్‌పల్లి, జీడిమెట్ల, మాదాపూర్, జెఎన్‌టియు, ప్రశాంత్ నగర్, మూసాపేట్ ప్రాంతాల్లో దొంగతనాలు చేయాలనే ఉద్దేశ్యంతో తిరిగాము. వ్యక్తులను కొట్టి మొబైల్ ఫోన్‌లను బలవంతంగా లాక్కోవడం, ఆటోమొబైల్ దొంగతనాలు, సాధారణ దొంగతనాలు చేశాము. ఒంటరిగా నడుస్తున్న వ్యక్తులను, ముఖ్యంగా మొబైల్ ఫోన్లలో మాట్లాడే లేదా అమాయకులుగా కనిపించే మహిళలను లక్ష్యంగా చేసుకున్నారు. అరెస్టు చేయబడిన నిందితులఆర్ విజయం క్రాంతి, శివ, వయస్సు 21 సంవత్సరాలు, దీనబంధు కాలనీ, జగద్గిరిగుట్టఆర్ నరేష్ నాయక్ నరేష్, వయస్సు 23సంవత్సరాలు, అంజయ్య నగర్, జగత్గిరిగుట్ట, కుమార్ జగద్గిరిగుట్ట.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - జూలై 30:(నవభూమి ప్రతినిధి)** యోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నికార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

## డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయించండి

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్ - జూలై 30:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి ప్రజల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన శ్రీధర్ ముదిరాజ్ వద్ద మోసపోయిన బాధితులకు న్యాయం చేయించాలని నేడు సిపిఐ నాయకులు జీడిమెట్ల గడ్డం మల్లేష్ కి బాధితులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వ హాయంలో కొంతమంది ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సంబంధాలను చూపి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజల వద్ద నుండి లక్షల రూపాయలను వసూలు చేయడం నేడు అది నకిలీగా తెలియడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున ఈ వ్యవహారం వెనకాల ఉన్న వారందరినీ పట్టుకొని చట్ట ప్రకారం మోసపోయిన బాధితులకు సహాయం చేయాలని, వారికి సాయం అందింతవరకు సిపిఐ మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ బాధితులకు చట్ట ప్రకారంగా న్యాయం జరిగేలా చూస్తానని, ఇంకెవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్ రావు, సిపిఐ నాయకులు మధు, వెంకట్, పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో మున్సిపల్ కాంట్రాక్టర్ మృతి

**పాల్వంచ జులై 30 నవభూమి ప్రతినిది:** పాల్వంచ పట్టణ పరిధిలోని విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీ లోగల వాకింగ్ ప్రదేశంలో కాంట్రాక్టర్ సుధాకర్ బుధవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఉదయం వాకింగ్ కు వెళ్లిన కొంతమంది అచేతనంగా పడి ఉన్న సుధాకర్ ను చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు

- ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్
- ఇక నుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం
- వెట్టిచాకిరి రాష్ట్ర సదస్సులో, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 30:** తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటుందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణలో భారీ పన్ను మోసం వెలుగు

# వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, జూలై 30 :** తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలలో హైదరాబాద్ లోని ఒక ప్రధానమైన ప్రైవేట్ సంస్థ అయిన కీషాన్ ఇండస్ట్రీస్ ఎల్ఎల్‌పీ కంపెనీ యొక్క పన్ను మోసాన్ని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా అధికారులు సంస్థ యొక్క ఎస్‌పి రోడ్, హైదరాబాద్‌లోని కార్పొరేట్ కార్యాలయం, సికింద్రాబాద్‌లోని బన్సీలాల్‌పేట్ గోదాం, మెదక్ జిల్లాలోని కలకల్ ఆటోమోటివ్ పార్క్, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల్లోని తయారీ యూనిట్లపై సమన్వయంగా తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఈ సంస్థ అసలు సరుకులు తరలించకుండా భారీ విలువ కలిగిన కాపర్ సరుకుల సప్లైకి సంబంధించి పన్ను బిల్లులు జారీ చేసినట్లు అనుమానం ఉంది. ఖాళీ వాహనాలను తెలంగాణ నుండి మహారాష్ట్రకు పంపించగా, డాక్యుమెంట్లలో మాత్రం భారీ సరుకుల రవాణా జరిగినట్టు చూపించారు. మోసపూరిత బిల్లుల మొత్తం విలువ రూ. 100 కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా. ఈ మోసం జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ద్వారా అందిన టోల్ గేట్ డేటా విశ్లేషణ ద్వారా వెలుగులోకి వచ్చింది. వాహనాల హల్చల్ లేని పరిస్థితిలోనూ, ఈ-వే బిల్లులపై వాటిని సరుకులతో వెళ్ళినట్టు చూపారు. సంస్థ సుమారు రూ. 33.20 కోట్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను నకిలీ లావాదేవీల ద్వారా పొందినట్టు కనుగొన్నారు. ఇది తెలంగాణలో కనుగొన్న మొదటి రకం మోసంగా పరిగణించబడుతోంది, ఇది పన్ను ఎగవేతలో ఓ కొత్త, ప్రమాదకర ధోరణిని సూచిస్తోంది.

తనిఖీల సందర్భంగా అధికారులు ఖాతా పుస్తకాలు, రిజిస్టర్లు, హార్డ్ డిస్కులు, సీసీటీవీ ఫుటేజ్ తదితర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. సంస్థ డైరెక్టర్లు శ్రీ వికాష్ కుమార్ కీషాన్, శ్రీ రజనీష్ కీషాన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయమని హైదరాబాద్ కేంద్రమైన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ డీసీపీ కి అధికారిక ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన మరో సంఘటనలో, చార్మినార్ డివిజన్ మెహదీపట్నం-1 సర్కిల్కు చెందిన డీఎస్టిఓ మజీద్ హుస్సేన్ మరో మోసాన్ని గుర్తించారు. అనే వాహనం జూన్ 2025 నుండి నిశ్చలంగా ఉన్నప్పటికీ, దానిని ఉపయోగించి అనేక ఈ-వే బిల్లులు జారీ చేయబడ్డాయి. ఇది చట్టం, 2017 నిబంధనలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా, భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 318, 336 ప్రకారం నేరకార్యంగా పరిగణించబడుతుంది. ఈ విషయంపై వాహన యజమానిపై మరో ఫిర్యాదు చేసి నమోదు ప్రక్రియ మొదలుపెట్టారు. మొత్తంగా, ప్రభుత్వానికి రావలసిన న్యాయమైన పన్ను ఆదాయాన్ని తప్పించేందుకు జరిగే అక్రమ చర్యలపై ప్రభుత్వం గట్టి పర్యవేక్షణ చేపట్టిందని, ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం అన్ని రకాల పన్ను మోసాలను అడ్డుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖ కృషి చేస్తుందని శ్రీమతి కె. హరిత, %×ూూ%, వాణిజ్య పన్నుల కమిషనర్, తెలంగాణ రాష్ట్రం పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 30:(నవ భూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొంగుల అంజలి యాదవ్ నూత నంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యం శ్రీరంగం గార్లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా . అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎండి లాయక్, సోమన్న శ్రీధర్ రెడ్డి,ఎండీ జాకీర్, సంతోష్ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# మరికొన్ని గంటల్లో.. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ, జూలై 30:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై రిజర్వు చేసి ఉంచిన తీర్పును సుప్రీంకోర్టు గురువారం వెలువరించనుంది. జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇవ్వనుంది. పార్టీలు మారిన ఎమ్మెల్యేల విషయంలో అసెంబ్లీ స్పీకర్‌కి కోర్టులు సూచనలు చేసే అంశంపై ఇప్పటికే సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. అందుకు సంబంధించిన తీర్పును ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం రిజర్వు చేసింది. ఆ రిజర్వు చేసిన తీర్పును రేపు.. అంటే గురువారం సుప్రీం ధర్మాసనం వెలువరించనుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌తోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు కెపి వివేకానంద గౌడ్, పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పది మంది ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు స్పీకర్‌ను కోరినా.. స్పందన లేదు. ఈ నేపథ్యంలో వారిపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ తరహా అంశంలో స్పీకర్‌కు పలు సూచనలు చేసే అంశంపై ఇప్పటికే కోర్టులో పలు వాదనలు జరిగాయి. దీంతో ఈ తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసి ఉంచింది.

# ప్రజల కోసం అడిగిన ప్రశ్నను ద్వేషంగా చిత్రీకరించడం అనుచితం

## ■ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్‌పల్లి, జూలై 30 (నవభూమి ప్రతినిధి) :** ప్రజల కోసం అడిగిన ప్రశ్నను ద్వేషంగా చిత్రీకరించడం అనుచితమని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. వివేకానంద నగర్ కాలనీ అనుపమ హాస్పిటల్ వెనుక భాగం రోడ్ పోయిన వర్షాకాలం లోనే రోడ్ పైన వాటర్ నిలబడడముతో కార్లు, బైకులు పాడైనవీ అని జోనల్ కమిషనర్ కి తెలుపగా స్వయముగా వచ్చి చూసి పది నెలల క్రితం మంజూరు చేయడం జరిగినదని, కార్పొరేటర్ అధికారులను పనులు ప్రారంభం కాలేదని అడిగినపుడు శంకుస్థాపనకి ఎమ్మెల్యే ఈష్టపడుట లేరని చెప్పినందున స్థానికులను కూడా పంపియడం జరిగిందన్నారు. ఆపుడైన అధికారులకు చెప్పకుండా వాయిదాలు వేసుకుంటూ వెళ్లడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వర్షాలు వచ్చినపుడు నియోజకవర్గం మొత్తం తిరిగే ఓపిక ఉంటది కానీ ఇంటి పక్కన చూడక పోవడానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు. గతంలో కార్పొరేటర్‌ను ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణలక్ష్మి చెక్కులు,బోనాల పండుగ చెక్స్ పంపిణీ కార్యక్రమంలో లో పక్కన పెట్టినవారు, శంకుస్థాపనలకు సమయం ఇచ్చి కార్పొరేటర్ యుఎస్ఎ వెళ్లుతున్నారని తెలుసుకొని కాన్సెల్ చేసి యుఎస్ఎ వెళ్ళినాక శంకుస్థాపనలు చేసుకొని, స్పోర్ట్స్ సామగ్రి జీహెచ్ఎంసీ అధికారులు 150 కార్పొరేటర్ ల దగ్గర నుండి లెటర్ తీసుకొని మంజూరు చేసిన సామగ్రిని ఎమ్మెల్యే తీసుకొని 25 రోజులు ఇంట్లో పెట్టుకుని కార్పొరేటర్ వచ్చే రెండు రోజుల ముందు పంచడం ఎంతవరకు సబబం అని అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేను కలవమంటే ఎలా అని అన్నారు డివిజన్ లో పది నెలల నుండి మంజూరైన పనులలో అన్ని కంప్లీట్ అయిపోయినాయని ఈ ఒక్క రోడ్ పనులు మాత్రం మిగిలి పోయాయన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి త్వరగా రోడ్ పనులు చేయించాలని కోరారు ఎమ్మెల్యే పార్టీ మరీనా తరువాత కూడా శంకుస్థాపనలకు 30 నిమిషాలు 1 గంట వేచి ఉండడం జరిగిందని రాజకీయంగా లబ్ధి కోసమే అయితే అసత్య ఆరోపణలు చేయాలని అనుకుంటే ఆ రోజే చేసేవాళమని అన్నారు కార్పొరేటర్ ఎప్పుడు డెవలప్మెంట్ గురుంచి పాటుపడతారని అన్నారు.

# యువ వికాస్ వర్క్‌షాప్‌తో విద్యార్థులకు ఉత్తేజం

## చౌటుప్పల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రేరణాత్మక కార్యక్రమం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, జూలై 30 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌటుప్పల్. తేదీ: 30 జూలై 2025 ఆయోజనకర్తలు: లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ (గ్రేటర్ క్లబ్ 11145, జోన్-1, రీజియన్, డిస్ట్రిక్ట్ 320) యువ వికాస్ వర్క్‌షాప్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకుఆశ,ఉత్తేజం కలిగించిన కార్యక్రమం భవిష్యత్ తరం మానసిక, నైతిక అభివృద్ధికి దోహదపడే కార్యక్రమంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గ్రేటర్ ఆధ్వర్యంలో యువ వికాస్ వర్



# ఈడీ అధికారులతో ముగిసిన ప్రకాష్ రాజ్ విచారణ

- ■ 5 గంటల పాటు ఈడీ విచారణకు హాజరైన ప్రకాష్ రాజ్
- ■ జంగిల్ రమ్మీ యాప్ ప్రమోషన్‌పై కీలకంగా అడిగిన ప్రశ్నలు
- ■ “ఒక్క పైసా కూడా రాలేదు” - ఈడీ అధికారులకు ప్రకాష్ రాజ్ వివరణ
- ■ 2016లో యాప్ ప్రమోట్ చేసిన మాట నిజమే, కాని ఆర్థిక లావాదేవీలు లేవు
- ■ భవిష్యత్‌లో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయనని స్పష్టీకరణ

**హైదరాబాద్-నవభూమి:** బెట్టింగ్ యాప్‌ల కేసులో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ విచారణ ముగిసింది. దాదాపు ఐదు గంటల పాటు ఆయన్ని ఈడీ అధికారులు విచారించారు. ఆ క్రమంలో ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డు చేశారు. మరి ముఖ్యంగా జంగిల్ రమ్మీ బెట్టింగ్ యాప్‌లో ప్రమోట్ చేసిన వ్యవహారంపై ప్రకాష్ రాజ్‌కు ఈడీ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఆ యాప్ ప్రమోషన్‌లో భారీగా ప్రకాష్ రాజ్ నగదు తీసుకున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ యాప్ ప్రమోషన్‌లో భాగంగా ఎంత నగదు వచ్చిందనే కోణంలో ఆయన్ని విచారించినట్లు తెలుస్తుంది. జంగిల్ రమ్మీ యాప్ ద్వారా తనకు ఒక్క పైసా నగదు కూడా రాలేదని ఈ సందర్భంగా ఈడీ అధికారులకు ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. అయితే 2016లో జంగిల్ రమ్మీ యాప్‌ను తాను ప్రమోట్ చేశానని ఈడీ అధికారులకు ప్రకాష్ రాజ్ తెలిపారు. కానీ జంగిల్ రమ్మీ యాప్ యాజమాన్యంతో తనకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరగ లేదని ఈడీ అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. బెట్టింగ్ ఆడి ఎవరు మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు. బెట్టింగ్ యాప్స్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ప్రకాష్ రాజ్‌కు ఇటీవల ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి ప్రకాష్ రాజ్ విచారణకు హాజరయ్యారు. అందులో భాగంగా దుబాయ్‌కి చెందిన బెట్టింగ్ యాప్స్ నుంచి ప్రకాష్ రాజ్ లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. ఆ దిశగా ఆయన్ని విచారించారు. దుబాయ్ నుంచి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్స్‌ను పలువురు ప్రముఖ నటులు ప్రమోట్ చేశారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులకు బెట్టింగ్ యాప్స్ ద్వారా వచ్చిన నగదును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు.